بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 02.08.2024 (Telugu)**

# జల్సా సాలాన యుకే 2024 లో అవతరించిన దైవానుగ్రహాలు మరియు అన్య మతస్థ అతిథుల అభిప్రాయాల ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 02.08. 2024 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

أَشۡهَدُ أَنۡ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ- أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ ○ بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ ○ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ ○ اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ نَسۡتَعِيۡنُ ○ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ ○ صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ ○

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించారు.

అల్ హందులిల్లాహ్!.గత వారం జల్సా సాలాన యుకే అల్లాహ్ తాలా అనుగ్రహాలను ప్రదర్శింపజేస్తూ ముగింపుకు చేరుకున్నది. ఈ మూడు రోజులు చాలా శుభప్రదమైన రోజులు. అవి మనవారిపై, అన్యులపై అందరిపై ఒక మంచి ప్రభావాన్ని వదిలివెళ్ళినాయి. కొంత మంది అన్యుల అభిప్రాయాలను నేను మీ ముందు ప్రస్తావించుతాను. కాని అంతకంటే ముందు నేను జల్సా సేవకులకు కృతజ్ఞతలు తెల్పుచున్నాను. వీరు జల్సాకు ముందు, జల్సా రోజులలో, జల్సా తరువాత ఏర్పాట్లు చేయడంలో, మళ్ళి అన్నింటిని సర్దివేయడంలో తమ తమ బాధ్యతలను నెరవేర్చినారు. ఇంకా నెరవేర్చుతూనే ఉన్నారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్‌కు చెందిన పురుషులు, స్త్రీలు, యువతి యువకులు, బాలబాలికలు అందరి ప్రత్యేకత వలన అన్యులు కూడ వారిని ప్రశంసించారు. వీరి ఇట్టి ప్రత్యేకత కూడ మౌన ప్రచారమే. ఈ సేవకులు తమ బాధ్యతలను నెరవేర్చుతూ ఈ ప్రచారంను చేసినవారవుతారు. జల్సాకు చెందిన అన్ని శాఖల సేవకులు వారు దారుల నియంత్రణలో, గేటుల వద్ద, చెకింగ్, పార్కింగ్, వంటలు వండడం, భోజనం వడ్డించడం, పరిసరాల పరిశుభ్రతలో సేవలందించు వారైనను ఈ మౌనప్రచారంలో ప్రధాన పాత్రను పోషించిన వారవుతారు. బాలబాలికల విషయానికి వచ్చినచో మంచినీళ్ళు అందించడం మరియు ఇతర విధులలో పాల్గొన్నారు. అన్ని విధాలుగా అన్ని శాఖలు చాలా ముఖ్యమైనవిగానే కనిపిస్తుంటాయి. అందరు కృతజ్ఞతలకు అర్హులే.

సేవకులను చాలా మంది తమదైన పదాలలో పొగుడ్తుంటారు. కొంత మంది వ్రాసి పంపిస్తుంటారు. మరి కొందరు వారి అభిప్రాయాలను వెల్లడించి పోతుంటారు. ఎంటిఏ ద్వారా తమకు జల్సా కార్యక్రమాలన్నియు చాలా చక్కగా ప్రసారం చేయబడ్డాయి అని ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన ప్రజలు కూడ కృతజ్ఞతలు తెల్పుచున్నారు. కావున ఆ సేవకులందరికి నేను కూడ కృతజ్ఞతలు తెల్పుచున్నాను. ఈ సంవత్సరం ఇంగ్లాండ్‌కు చెందిన సేవకులతో పాటు మారిషేస్‌కు చెందిన చాలా మంది యువకులు, సేవకులు మొదటిసారిగా సేవలందించుటకు వచ్చారు. చాలా చక్కగా సేవలందించారు. కెనడా నుండి కూడ యువకులు వచ్చారు. వారు జల్సా సామాగ్రి మొత్తాన్ని సర్ధిపెట్టు పనులలో సహాయంను అందిస్తున్నారు. అల్లాహ్ తాలా వారందరికి ఉత్తమ ప్రతిఫలములను అందించుగాకా!.

ఈ సంవత్సరం ప్రెస్ & మీడియా కూడ చాలా పెద్ద ఎత్తున ప్రసారాలు చేశాయి. ట్రాఫిక్ నిర్వాహణను కూడ చాలా గొప్పగా నిర్వహించారు. ఇరుపు పొరుగు వారు కూడ చాలా సంతోషించారు. గత సంవత్సరం కంటే తక్కువ ప్రజలు వచ్చినట్లున్నారు అందుకే ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు లేవని వారు భావించసాగారు. కాని నిజానికి గత సంవత్సరం కంటే 2000ల మంది ప్రజలు ఎక్కువగానే పాల్గొన్నారు. వారికి ఈ విషయాన్ని

తెలియ జేసినప్పుడు వారు చాలా ఆశ్చర్యపోయారు. మాషా అల్లాహ్ చాలా గొప్పగా ఏర్పాట్లు చేశారు. ఆ ప్రాంతానికి చెందిన ఒక కౌన్సిలర్ మన జమాఅత్‌కు చెందిన వ్యక్తియే. పైగా అతడు మురబ్బి కూడ. వారు చుట్టు ప్రక్కల ఉన్నవారందరితో సంప్రదింపులు జరిపారు. ట్రాఫిక్ ప్లానింగ్‌కూడ చాలా గొప్పగా చేశారు. అల్లాహ్ తాలా వారికి కూడ ఉత్తమ ప్రతిఫలమును అందించుగాకా!.

తమ తమ అభిప్రయాలను వ్యక్తపర్చినవారి హృదయాలను అల్లాహ్ తాలా తెరుచునుగాకా!. వారు అహ్మదియ్యత్ యొక్క సందేశాన్ని సరిగ్గా అర్థం చేసుకొనుగాకా!. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలం అవతరణ ఉద్దేశమును మనం పూర్తి చేయువారము అవుదుము గాకా!. ఈ మూడు రోజులకే పరిమితం చేయకుండా అట్టి ఉద్దేశాన్ని మనం మన జీవితంలో భాగంగా మలుచుకొందుముగాకా!.

ఫ్రెంచ్ గయాన నుండి ఇస్మాయిల్ గారు జల్సాలో పాల్గొన్నారు.జల్సా రోజులలో వారికి బైఅత్ చేయు భాగ్యము కూడ లభించినది. వారు ఇలా తెలిపారు. ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాష ప్రియులు, అత్యధిక తెగల ప్రజలు ఇలా సమావేశం కావడాన్ని నేను నా జీవితంలో ఎన్నడు చూడలేదు. ఈ జల్సాలో పాల్గొనడం వలన ఈ జమాఅత్ సత్యమైనది మరియు ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సమాజంకు చెందినది అనే విధముగా నా విశ్వాసం గట్టి నమ్మకంగా మారిపోయింది. ఒకవేళ మనం మన ప్రియప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పిలుపు ప్రకారం మసీహ్ మౌవూద్ (అ), నేటి కాలపు ఇమాంను విశ్వసించనిచో మనం దారి తప్పిన వారలము అవుతాము.

జపాన్ నుండి వచ్చిన భౌద్ధ మత ప్రధానకర్త ప్రేస్ట్ సాహెబ్ ఇలా తెలిపారు. మొదటి రోజు నుండి చివరి రోజు, చివరి నిమిషం వరకు సేవకుల ఉత్సాహం, ఉత్తేజం ఒకే విధముగా ఉన్నాయి. వారు నన్ను కూడ కలిసారు. ఏకేశ్వరుడిని విశ్వసించడం చాలా ముఖ్యం, కావున ఈ అంశంను గూర్చి ఆలోచించండి, అర్థం చేసుకోండి అని నేను వారికి సూచించాను. అందుకు వారు ఇలా అన్నారు. నేను భౌద్ధ మతానికి చెందినందున సాంప్రదాయం ప్రకారం నేను ఏకేశ్వరుడిని విశ్వసించను. కాని ఈ సృష్టికి సృష్టికర్త, యజమాని ఒక్కడే ఉన్నాడని, మనం అందరం అతని ప్రాణులమే అని, మనం అట్టి సృష్టికర్త, యజమాని, సంరక్షకుడి సామీప్యాన్ని పొందవచ్చునని నా మనస్సు చెబుతుంది. మొత్తానికి ఏదో విధముగా అల్లాహ్ తాలా వైపు అడుగులు వేయడానికి ఆలోచనలు మొదలైనాయి.

కోసూవేకే నుండి ఒక అతిథి పాల్గొన్నాడు. అతడు ఇలా తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. వర్తమాన ఖలీఫా గారి ప్రసంగాలను విన్నప్పుడు నాలో ఏదో మార్పు వస్తున్నట్లుగా నేను భావించాను. ఈ జల్సా పరిసరాలు నాలో ఇస్లాం, అహ్మదియ్యత్ పట్ల ప్రేమాభిమానాలను నింపాయి. నేను ఎక్కడికి వెళ్ళిన కూడ ఆయా ప్రాంత ప్రజలకు అహ్మదియ్యత్ యొక్క నిజమైన బోధనలను తెలుసుకోండి అని తెలియపరుస్తాను.

చీలికి చెందిన కేంద్ర ప్రభుత్వంలో డైరెక్టర్ ఆఫ్ వర్షిఫ్‌గా బాధ్యతలు చేపట్టుచున్న ఒక అతిథి ఇలా తెలిపాడు. మా దేశంలో ఉన్నటు వంటి ముస్లిం సంస్థల నుండి నేను జమాఅత్‌ను గూర్చి సమాచారంను సేకరించాను. అందరు తప్పుడు సమాచారంనే అందించారు. వారందరి సారంశమేమనగా అహ్మదీయులు ముస్లింలు కారు. జల్సాలో మీ ఖలీఫాగారిని కలిసాను. ఇప్పుడు నేను మీతో వాగ్దానం చేస్తున్నాను. నా సామార్థ్యం మేరకు నేను పూర్తి స్థాయిలో మీకు సహాయ సహకారములను అందిస్తాను. నాకు పరిచయం ఉన్న వారందరికి నా వ్యక్తి గత అనుభావాలను అనగా అహ్మదీయులు కేవలం ముసల్మానులే కాదు, చాలా మంచి వారు, పైగా ఆదర్శవంతులైన ముసల్మానులు అని తెలియజేస్తాను.

హాలెండ్‌ను నుండి వచ్చిన ఒక అతిథిరాలు ఈ విధముగా తెల్పింది. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుండి చాలా మంది ప్రజలు ఈ జల్సాలో పాల్గొన్నారు. సోదరభావంను వ్యక్తపర్చు విధానం చాలా ఆశ్చర్యకరంగా ఉన్నది. అంతర్జాతీయ బైఅత్ కార్యక్రమాన్ని నా జీవితం మొత్తం గుర్తుంచుకుంటాను. జమాఅత్ పెంపొంది స్తున్నట్లుగా ప్రపంచంలో ఉన్నటు వంటి ప్రతి వ్యక్తి మానవత్వం పట్ల అవగాహన, ఆవశ్యకత, సానుభూతి వంటి వాటిని పెంపొందించాలి. అప్పుడే ఖచ్చితముగా అంతర్జాతీయ సమస్యలన్నియు పరిష్కరింప బడుతాయి.

అర్జెంటినాకు చెందిన కేంద్ర సెక్రటరి ఆఫ్ వర్సిఫ్ శాఖ ప్రతినిధిగా పాల్గొన్న అతిథుడు ఇలా తెలిపాడు. నేను మీ జమాఅత్ నిర్వహిస్తున్న ఈ జల్సాను చాలా ఆశ్చర్యముతో చూస్తున్నాను. ఎంతో గొప్పగా, ఎంతో క్రమబద్ధముగా ఇంత పెద్ద మొత్తంలో మీరు ఈ జల్సాను నిర్వహించారు. మా దేశంలో ఇలా సాధ్యమే కాదు. ఖలీఫా మహిళలను ఉద్దేశించి చేసిన ప్రసంగం చాలా అద్భుతముగా ఉన్నది. మీరు పాశ్చాత్య దేశాల ప్రభావం మరియు సామాజిక ఒత్తిడులను ఎదుర్కొంటున్న కూడ మీ విధి విధానలపై చాలా పటిష్టముగా ఉన్నారు.

తైవాన్ నుండి వచ్చిన ఒక మహిళ డాక్టర్ గారు ఇలా తెలిపారు. నేను ఇంత పెద్ద స్థాయిలో సమావేశాన్ని నిర్వహించడాన్ని ఇంతవరకు చూడలేదు. ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో స్వచ్ఛంధ సేవకులే చేపట్టుతున్నారు. మహిళను ఉద్ధేశించి ప్రసంగిస్తున్న సమయంలో అహ్మదీ బాలికలు, యువతులు తమ ప్రియతమ ఖలీఫాను అభిమానిస్తున్నారనే విషయం కనిపించింది.

కెనడా నుండి పాల్గొన్న యాసిన్ అహ్మదీ సాహెబ్ అనే ఒక అతిథి ఇలా తెలిపాడు. నేను అహ్మదియ్యా జమాఅత్ వార్షిక సభలను వివేకం, విజ్ఞానంలతో కూడిన ఒక ధార్మిక పరమైన ప్రదర్శనగా భావించాను. అహ్మదీయుల వైభవం, గౌరవం, సహనం, ఓర్పును ఇస్లామీయ బోధనలకు న్యాయబద్ధమైన విశ్లేషణలుగా, శతబ్ధాలుగా కొనసాగుతున్న రక్తపాతం, దౌర్జన్యాల తరువాత అల్లాహ్ మార్గదర్శకాల అభయంలో ఒక ప్రశాంతమైన, నిర్మలమైన జీవితానికి ప్రతీకగా చెప్పవచ్చును.

యూరగోయేకు చెందిన ఒక ముస్లిమేతర మహిళ జర్నలిస్టు ఇలా తెల్పింది. నా ఆధ్యాత్మిక జీవితంపై జల్సా సాలాన చాలా ప్రభావాన్ని చూపింది. అల్లాహ్ తాలాతో దుఆ చేస్తున్నప్పుడు పురుషులందరు రోదించు దృశ్యం నా జీవితంలో అత్యంత మధురమైన ఘటనగా చెప్పుకోవచ్చును.

కోస్టారేకా నుండి వచ్చిన ఒక మహిళ అతిథురాలు ఈ విధముగా తెల్పింది. జల్సా సాలానలో పాల్గొనడం వలన నాకు సంతోషం కల్గింది. అదే విధముగా చాలా ఆశ్చర్యం వేసింది. అహ్మదియ్యా జమాఅత్‌లో మహిళలకు కూడ పురుషులతో సమానమైన స్థానాన్ని ఇవ్వడం జరుగుతుంది.

ఐర్లాండ్‌కు చెందిన ఒక అతిథి ఇలా తెలిపాడు. జల్సాలో ఇంత ఎక్కువ మంది పాల్గొన్నప్పటికి పరదా విధానంను పాటిస్తున్నారు. ఇది సాధారణమైన విషయం కాదు.

హుజూర్ అన్వర్ గారు తంజానియా, సేరాలేవన్, స్పెయిన్, బ్రెజిల్, పోలెండ్ మరియు ఇతర దేశాలకు చెందిన అతిథుల అభిప్రాయాలను వినిపించిన తరువాత ఇలా తెలిపారు. కొంత మంది అభిప్రాయాలను నేను మీ ముందు ప్రస్తావించాను. జల్సా సాలాన ఫలితములో బైఅత్‌ల నివేదిక ఈ విధముగా గలదు. గనిబసావుకు చెందిన ఒక గ్రామానికి చెందిన పంచాయితీ సభ్యులతో పాటు 50 మంది బైఅత్ చేశారు. తంజానియాకు చెందిన ఒక గ్రామంలో గ్రామానికి చెందిన మస్జిద్ ఇమాం మరియు నైజీరియాలో ఒక మదర్సాకు చెందిన ముఅల్లిమా బైఅత్ చేశారు. కాంగో బ్రెజిల్‌లో జల్సా రోజులలో 12 మంది బైఅత్ చేశారు. యు.కే కు చెందిన ప్రచార శాఖ ఇచ్చిన నివేధిక ప్రకారం జల్సా రోజులలో యు.కేకు చెందిన 22 మందికి బైఅత్ చేయు భాగ్యం లభించింది. 1000 మంది ముస్లిం అతిథులు జల్సా సాలానలో పాల్గొన్నారు.

ఆన్‌లైన్ కవరేజ్ నివేధికను చూసినచో ఈ సంవత్సరం 50 వెబ్‌సైట్‌లలో జల్సా వార్తలను చదివిన వారి సంఖ్య 15 మిలియన్లు అని తెల్పడం జరిగింది. ప్రచురించబడిన కథనాలు 15 వరకు ఉన్నాయి. ఆయా పత్రికలను చదివేవారి సంఖ్య 5 మిలియన్లు అని తెల్పడం జరిగింది. టీ.వి మరియు రేడియోల ద్వారా జల్సా కార్యక్రమాలను చూసిన మరియు విన్న వారి సంఖ్య 10 మిలియన్లు అని తెల్పడం జరిగింది. వివిధ రేడియో స్టేషన్ల ద్వారా విన్న వారి సంఖ్య కూడ 10 మిలియన్లు ఉంటుందని తెల్పడం జరిగింది. అదే విధముగా ఫోటో మరియు చారిత్రాత్మక ప్రదర్శనశాల వంటి ఇతర శాఖలు వారు ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలను చాలా మంది సందర్శించారు. చాలా మంది ప్రభావితులైనారు. ఈ ప్రదర్శన శాలలన్నియు కూడ ప్రచార మార్గములే. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన సుమారుగా 46 మిలియన్ల కంటే ఎక్కువ మంది జల్సా సాలాన కార్యక్రమాల వార్తలను చూశారు, విన్నారు. మరికొన్ని రోజులు కూడ ఈ వార్తలు విస్తృత స్థాయిలో ప్రచురించబడుతాయి.

హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ జల్సా జమాఅత్ సభ్యుల క్రమశిక్షణ మరియు ఆధ్యాత్మిక ప్రగతికి దోహదపడినట్లుగానే, అన్యులకు ఇస్లాం బోధనలను అర్థం చేసుకోవడానికి, వారిని అల్లాహ్ తాలాకు సమీపంనకు తీసుకరావడానికి కూడ దోహదపడింది. కావున ఇందుకోసం మనం అల్లాహ్ తాలా ముందు ఇంకా కృతజ్ఞతతో మోకరిల్లవలెను. అతనికి కృతజ్ఞతలు తెల్పవలెను. అదే విధముగా మనం ఎల్లప్పుడు అల్లాహ్ తాలా మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సందేశాన్ని చేరవేయడానికి గతంలో కంటే ఎక్కువగా ప్రయత్నిస్తాము అని మనం చేసిన వాగ్దానమునకు కట్టుబడి ఉండాలి. అల్లాహ్ తాలా ఇట్టి భాగ్యమును కల్గించుగాకా!.

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا مَنْ
یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ وَنَشْھَدُ اَنْ لَّا اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ
رَحِمَکُمُ اللّٰہُ اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ یَعِظُکُمْ لَعَلَّکُمْ
تَذَکَّرُوْنَ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔